ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ

➤ 2వ పేజీలో..

WEDNUSDAY 18TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 317 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 18 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 317 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్




- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి17 (అక్షరం న్యూస్) హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం

➤ మిగతా 2వ పేజీలో..




## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి17 (అక్షరం న్యూస్) హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల

➤ మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




హైదరాబాద్,ఫిబ్రవరి17: (అక్షరం న్యూస్) తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర

➤ మిగతా 2వ పేజీలో..

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

- వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా
- కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు

➤ మిగతా 2వ పేజీలో..

## బాలిక హత్యపై మదనపల్లెలో ఉద్రిక్తత

- హైవేను దిగ్బంధించిన ప్రజలు
- నిందితుడిని ఉరితీయాలంటూ ఆందోళన

అన్నమయ్య,ఫిబ్రవరి17 మదనపల్లిలో అదృశ్యమైన ఓ మైనర్ బాలికను దారుణంగా హత్య చేయడంపై స్థానికంగా ఆందోళన కొనసాగుతోంది. కొన్ని గంటలుగా కదిరి- మదనపల్లి హైవే దిగ్బంధించి స్థానికులు ఆందోళన చేపట్టారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి. ఆందోళనకారులతో మాట్లాడినప్పటికీ స్థానికులు మాత్రం నిందితుడ్ని ఉరి తీయాలనే డిమాండ్‌తో నిరసన చేపట్టారు. కాగా, మదనపల్లిలో అదృశ్యమైన బాలిక కేసు విషాదాంతమైంది. బాలికను హత్య చేసి డ్రమ్ములో దాచాడు నిందితుడు. మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లిలోని

➤ మిగతా 2వ పేజీలో..

## అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

- రూల్స్ అతిక్రమిస్తూ సహించేది లేదు
- ఎలాంటి వీసాలనైనా వెంటనే రద్దు చేస్తాం
- విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

వాషింగ్టన్,ఫిబ్రవరి17 అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో విదేశీయులకు మరో వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయుల వీసాలను రద్దు చేసి వారిని వెనక్కు పంపించేస్తామని స్పష్టం చేశారు. అమెరికా ఈసా హక్కు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అమెరికాకు వచ్చిన విదేశీ టూరిస్టులు, జర్నలిస్టులు, విద్యార్థులు అందరికీ ఈ హెచ్చరిక వర్తిస్తుందని అన్నారు. అమెరికా జారీ చేసే వీసాకు పలు పరిమితులు ఉంటాయని మంత్రి మార్కో రూబియో

➤ మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి17 బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

➤ మిగతా 2వ పేజీలో..

## సంత్ సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

- పర్యాకట ప్రాంతంగా అభివృద్ధి చెందేలా ఏర్పాటు
- ఎంపి, ఎమ్మెల్యలేతో కలసి అధికారుల పరిశీలన

హైదరాబాద్,ఫిబ్రవరి17 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు మరియు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల సలాని వారితో కలిసి

➤ మిగతా 2వ పేజీలో..

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

➢ మొదటి పేజి తరువాయి

లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

➢ మొదటి పేజి తరువాయి

లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

➢ మొదటి పేజి తరువాయి

పరిశీలించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ మాట్లాడుతూ..., గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రవాణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ....ంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్య మంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఃరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక

స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, ఇతర గిరిజన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

➢ మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

➢ మొదటి పేజి తరువాయి



మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు.

కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

➢ మొదటి పేజి తరువాయి

చెప్పారు. విదేశీ పర్యాటకులు వీటికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినా జనాలకు ఎందుకు బోధపడటం లేదో తనకు అర్థం కావటం లేదని కామెంట్ చేశారు. అమెరికా వీసాను తమ హక్కుగా విదేశీయులు భావించొద్దని అన్నారు. అది కేవలం ఒక అనుమతి మాత్రమేనని చెప్పారు. వీసాలు పొందిన వారికి ప్రత్యేక చట్టపరమైన హక్కులు ఏవీ ఉండవని చెప్పారు. వీసా కచ్చితంగా ఇవ్వాలన్న రాజ్యాంగ నిబంధన ఏదీ లేదని అన్నారు. 'టూరిస్టుగా, స్టూడెంట్‌గా, జర్నలిస్టుగా ఈ దేశంలోకి వచ్చిన వారు అమెరికా జాతీయ భద్రతకు విఘాతం కలిగించే పనులు చేశారంటే మీ వీసాలను తీసేసుకుంటాం' అని హెచ్చరించారు. వలసల నిరోధానికి అమెరికా ఇప్పటికే పలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. గత నెలలో ఏకంగా 75 దేశాల వారికి ఇమిగ్రెంట్ వీసాల జారీని నిలిపివేసింది. ఈ దేశాల వారు అమెరికా ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతున్నారని తెలిపింది.

# క్వ్యార్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

➢ మొదటి పేజి తరువాయి

నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్వ్యార్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

➢ మొదటి పేజి తరువాయి

ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# బాలిక హత్యపై మదనపల్లెలో ఉద్రిక్తత

కాట్లాటపల్లి రోడ్డులో కాపురం ఉంటున్న చేనేత కార్మికుడు గోపీనాథ్ కుమార్తె రిషిక ప్రియా(7)ను హత్య గావించబడింది. తొలుత బాలిక కన్పించకపోవడంపై మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీనిలో భాగంగా బాలిక ఆచూకీ తెలపాల్సిందిగా పత్రికా ప్రకటన ఇచ్చారు పోలీసులు. ఆపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డీఎస్పీ మహేంద్ర సూచనల మేరకు సీఐ మహమ్మద్ రఫీ, సిబ్బందితో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఆ బాలిక హత్యగావించబడినట్లు తేలింది. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా రిషిక ప్రియను ఓ వ్యక్తి దారుణంగా

చంపి డ్రమ్ములో కుక్కినట్లు గుర్తించి, హత్య జరిగినట్లు నిర్ధారించారు. మదనప్లలెలో ఆందోళన కొనసాగుతోంది. అనుమానితుడి ఇంటిని స్థానిక గ్రామస్తులు చుట్టుముట్టారు. నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాంఢ్ చేస్తున్నారు. ఎస్పీతోపాటు పోలీసులు ఎంత సర్ది చెబుతున్న బాధితులు మాత్రం వినడం లేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు బాలిక శవాన్ని బయటకి తీయలేని పరిస్థితి నెలకొంది. మరోపక్క నిందితుని కఠినంగా శిక్షించాలంటూ అన్నమయ్య సర్కిల్లో కొనసాగుతున్న రాస్తారోకో కొనసాగుతోంది.పాప తల్లితో ఫోన్లో మాట్లాడి న్యాయం చేస్తామని హోంమంత్రి చెప్పారు. అనుమానితుడి ఇంటి చుట్టూ ప్రజలు ,హిజ్రాలు, ప్రజాసంఘాల నాయకులు భారీగా చుట్టుముట్టారు. కర్నూలు డీఐజీ సైతం ఘటనా స్థలికి బయల్దేరి వస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్;
ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.
కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు.
పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ని సన్మానించిన ఎడ్ల అశోక్ దంపతులు




కరీంనగర్ /ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన కొలగాని శ్రీనివాస్ ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ ఎడ్ల సరిత దంపతులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల అశోక్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కొలగాని శ్రీనివాస్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెండవ డివిజన్ నుంచి రెండవ సారి ఎన్నికయి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అవటం ఎంతో సంతోషకరం అని, తమ రాజకీయ పార్టీలు వేరు అయినా శ్రీనివాస్ మేయర్ కావటం నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని, కొలగాని భవిష్యత్ లో ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలి అని ఎడ్ల అశోక్ అన్నారు.

అలాగే మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ గా ఎన్నికయిన తనని కరీంనగర్ నగరంలో 4 సార్లు కార్పొరేటర్ గా, రాజకీయాల్లో ఎంతో అనుభవం వున్న,ఎప్పుడూ ప్రజల కొరకు సేవ చేసే ఎడ్ల అశోక్ దంపతులు సన్మానించటం ఆనందం గా ఉందని, వారి అనుభవాన్ని వారి నుంచి స్వీకరిస్తానని, ఇటువంటి కార్యక్రమంలు రాజకీయాల్లో శుభ పరిణామం అని అన్నారు.

## జనహృదయనేత కేసీఆర్ జన్మదిన వేడుకలు గ్రామా లలో పండగ వాతావరణం



ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)
తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాలలో పండుగ వాతావరణం లో జన్మదిన వేడుకలు దారించుకున్నారు గ్రామ గ్రామా న పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ నేపథ్యంలో ఓదెల మండల పార్టీ నాయకులు మరియు మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని సంక్షేమ పథకాలు అధికారం చేపట్టి తీసుకురావాలని మొక్కుకున్నారు మరియు మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లు పంపిణీ చేశారు అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కు పాలాభిషేకం నిర్వహించారు తెలంగాణ బడుగు బలహీన అట్టడుగు వర్గాల హృదయాలకు తాకిన నేతగా కెసిఆర్ చరిత్ర సృష్టించాడని అలాంటి నేత కు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మళ్లీ రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తారని అన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పి టిసి గంట రాములు సర్పంచులు ఓదెల సతీష్ కనపరెడ్డి హరిపురం గార వీణ నాగరాజు చానకొండ జీల రాజు నాయకులు బుద్ధ పోశెట్టి పోలోజు రమేష్ . శ్రీకాంత్ గౌడ్ రాచర్ల కుమార్ బోడ కుంటి నరేష్ బుద్ధ పోశెట్టి సూత్రాల శ్రవణ్ కుమార్ రౌతు జలపతి తోపాటు వివిధ గ్రామాల వాటి నాయకులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## బిరుదు ఆశయం నెరవేరింది

### బిరుదు వారసునికి చైర్మన్ పదవి



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)
స్వర్గీయ పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయం నెరవేర్చి వారసునికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి అందించిన ఘనత స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకే దక్కిందని తెలంగాణ ఉద్యమకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్మన్గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను గుండేటి ఐలయ్య మిత్ర బృందం తో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డగా బలహీన వర్గాల నేత బిరుదు రాజమల్లు ద్వారా బీసీల అభ్యున్నతికి బాటలు వేసిన ఘనత బీసీ సమాజానికి దక్కిందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు అందించిన బిరుదు రాజమల్లు మరణానంతరం స్థానిక ఎమ్మెల్యే విజయరామరావు ఆయన కుటుంబానికి చేదోడుగా ఉంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి రాజమల్లు వారసునికి చైర్మన్ పదవిని అందించడం ఎంతో గొప్పతనమని బీసీలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు బీసీ సమాజం రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు నాయకులు అశోక్ పటేల్ కలీం తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తబిత ఆశ్రమంలో బియ్యం పండ్లు పంపిణీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని తబిత అనాథాశ్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ దారంగుల కుమార్, 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఆధ్వర్యంలో బియ్యం మరియు పండ్ల పంపిణీ చేశారు. అలాగే కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా పిల్లల మధ్యలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు కౌశిక లత పాల్గొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ వైపు నడిపిన నాయకుడని రెండు దశాబ్దాల పాటు ఉద్యమాన్ని నడిపి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన మహోన్నతమైన నాయకుడని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కౌశిక లత కొనియాడారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట శంకర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుక్క గంగా ప్రసాద్, శివరాత్రి గంగాధర్, జరుపుల శ్రీను, కత్తెరమల్ల నర్సింగ్, కల్వల శ్రీనివాస్, ఉప్పరి లక్ష్మణ్, చిట్టి రాజశేఖర్, బాలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ పరివార్ అనాథ ఆశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపితగా పేరొందిన కె. చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని, గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, అల్ట్రాటెక్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళీధర్ రావు, 28వ డివిజన్ కార్పొరేటర్ ధరంగుల కుమార్, మాజీ కార్పొరేటర్ బొడ్డు రవీందర్ హాజరయ్యారు. అలాగే సీనియర్ నాయకుడు మద్దికుంట శంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కటిక ప్రవీణ్, గుండ కిషన్, సకినాల ప్రతాప్, సడవేణి రాజు, గడాపురం కళ్యాణ్, కొలుగూరి సాయికుమార్, ఇరగురాల శ్రావణ్, నాగరాజు, సందీప్, కందుకూరి రాజు, కలవల సాగర్, అనిల్, కృష్ణ, ఉప్పు సాయికుమార్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిజెపి నుంచి గెలిచిన కార్పొరేటర్ తోట కుమార్ దంపతులను ఘనంగా సత్కరించిన బిజెపి ఇన్చార్జి సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ప్రజల ఆశీర్వాదంతో 32వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన తోట కుమారస్వామి -- మమత దంపతులను భారతీయ జనతా పార్టీ (బిజెపి) రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.
మంగళవారం ఎన్టిపిసి లోని వారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, "ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవ అనే లక్ష్యాలతో ముందుకు సాగాలని" కార్పొరేటర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు మిట్టపల్లి సతీష్, నాయకులు గాండ్ల ధర్మపురి, సిలివేరి అంజి కుమార్, కందుల పోచం తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, కార్పొరేటర్‌గా తోట మమత ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, స్థానిక అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మేడిపల్లి చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఎన్ టి పి సి మేడిపల్లి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఉదయం 11 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉద్యమకారులు... పార్టీని కొందరు విడిచిపోయినప్పటికీ, నికార్సైన తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ వెంట నిలబడి గులాబీ జెండాతో మరోసారి ఆయనను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే కృష్ణవేణి పొన్నం విజయ్ వీర లాల్ కె రమ పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు






రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాపుర బోయిన భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్‌కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన దూరదృష్టిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్,నాగేలి సాంబయ్య, పుల్లెల కిరణ్, జోవహర్, ఎక్స జడ్పీటీసీ శారద, ఎక్స వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షురాలు ఆశా కుమారి, అరుణ, అశ్విని, స్వాతి, అర్చన,వాణి, శంకరమ్మ,ఉదయ్, ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, ప్రశాంత్, సదానందం, మని, అశోక్, బోకూరి పోశం,అసం తిరుపతి, ఆరు యాదవ్, గోపాల్, సంతోష్, గండి శ్రీనివాస్, గిటుకు శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, మగబుల్,కాట అనిల్, సుదీర్, రాజేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### -సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:
గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి పై పలు తీర్మానాలు చేయడం జరిగింది. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నశీ.మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు నాయకత్వం వహించాలి





## నూతన సర్పంచులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ కార్యక్రమం 17-02-2026 నుండి 21-02-2026 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. రెండవ విడతలో భాగంగా అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలు, బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ, జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు.

సర్పంచులు పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు. 18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్‌రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాల భూ నిర్వాసిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**





సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ కు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, తహశీల్దార్లు ఆనంతుల రమేష్, అరుణ, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన గుడిమెట్ల పోచమ్మ తన ఫిర్యాదులో తేదీ 7 /జూలై /2022 నాడు సాయంత్రం ఆమె బావ గుడిమెట్ల నాగేంద్రరావు తన భార్య పిల్లలతో అన్నపురెడ్డి పల్లి వెళ్లారని, తన బావ గారి ఇంటిలో ఎవరూ లేనందున ఆరోజు తన అత్త సుబ్బలక్ష్మి (50) తన కొడుకు ఆకాష్ (7) తన అత్తగారితో కలిసి తన బావ గారి ఇంటిలో నిద్రపోవుటకు రాత్రి 7 గంటలకు తన బావ గుడిమెట్ల నాగేంద్రరావు ఇంటికి వెళ్లి పడుకున్నారని, తన బావ గుడిమెట్ల నాగేంద్రరావు తన అమ్మ సుబ్బలక్ష్మికి మర్నటి రోజు ఉదయం ఫోన్ చేసినా ఫోను ఎత్తలేదని, తన ఆడబిడ్డ భర్త మల్లవరపు శ్రీనివాసరావు తో చెప్పగా తాను మరియు తన భర్త కోట్రాజులు కలిసి తన అత్త పడుకున్న ఇంటికి వెళ్లి చూడగా తన అత్త గుడిమెట్ల సుబ్బలక్ష్మి తన కుమారుడు ఆకాష్ అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నారని తెలియ పరచగా తాను మరియు కొంతమంది వెళ్లి చూడగా మంచంపై పడుకొని కదల్లేని స్థితిలో ఉన్నారని వారిని పరిశీలించి చూడగా తన అత్త గుడిమెట్ల సుబ్బలక్ష్మి నోటి నుండి ముక్కు నుండి రక్తం కారు చున్నదని అత్తకు గడ్డం క్రింద కమిలిన గాయము ఉన్నాయి అదేవిధంగా తన కుమారుడు ఆకాష్ కు ఎడమ వైపు గడ్డం, పై కమలి ఉన్నదని, ఆ ఇద్దరినీ ఎవరో చంపినట్లు గా అనుమానంగా ఉన్నదని దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ హెచ్ ఓ ఎస్సై కే శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసినారు అనంతరం అప్పటి అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి .బాలకృష్ణ అనుమానస్పదం మృతిని చాకచక్యంగా దర్యాప్తు చేసి, దర్యాప్తులో గుడిమెట్ల పోచమ్మ యొక్క ఆడబిడ్డ భర్త ఈస్ట్ గోదావరి జిల్లా ఉంద్రాజ వరం మండలం, వలివేఱు గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరావు ఈ రెండు హత్యలు చేశాడని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించి న అనంతరం మల్లవరపు శ్రీనివాసరావు పై నేరం రోజు అయినది. కోర్టులో శ్రీనివాసరావుకు జీవిత ఖైదు, వెయ్యి రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని యెడల ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి సి.హెచ్. శ్రీను లు సహకరించారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

### మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ, మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ రిజర్వేషన్లకు సార్ధకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించుకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు సంబంధించి 64 వేల మంది రైతులకు బోనస్ చెల్లింపు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్య కొనుగోలులో మద్దతు ధర తో పాటు సన్న వడ్లకు క్వింటాలు కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను 64 వేల 93 మంది రైతులకు 175 కోట్ల 69 లక్షల రూపాయలు సన్న వడ్లకు బోనస్ క్రింద వారి వారి ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలి





### - అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం):**

ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ప్రతి టీ-చర్ బాధ్యత వహిస్తూ బోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని కోరారు. అదేవిధంగా వారి వారి పాఠశాలల్లో జరుగుతున్న ఎఫ్రీ చైల్డ్ రైట్స్ అనే కార్యక్రమం ప్రగతిని సమీక్షించారు. అదేవిధంగా ఫౌండేషనల్ లీటరసీ, న్యూమరసికి సంబంధించి, ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ స్టడీకు సంబంధించి, ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీకు సంబంధించినటు-వంటి పలు కీలక సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్‌రెడ్డి, ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు, ఏడు మండలాలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశానుసారమే...భూదాన భూముల్లో పేదల ఇళ్లు

**- న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి**
**- పోలీసుల జోక్యం మానుకోవాలి**
**- ఇళ్ల స్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి**
**- జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి**




**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం):**

కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించబడిందని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు- చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు- ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటు-ందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు- చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు పోలీసులు ఒత్తిడి చేసి పేదలను వెళ్లగొట్టాలని చూస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. భూదాన భూములను అమ్మే హక్కు, కొనే హక్కు ఎవరికీ లేవని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు

**-సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలకవర్గం ముందుండాలి**
**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేయండి**
**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (అక్షరం):**

రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అడ్డా అనే నానుడిని మరోసారి నిరూపించి మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వార్డు కౌన్సిలర్లకు అభినందనలు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ- మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు అన్నారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ- కార్యాలయంలో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సమస్యను తెలుసుకోవాలి సమస్యలకు పరిష్కారంలో ముందుండాలన్నారు. రాజకీయాల కతీతంగా ప్రతీ ఒక్కరి సమస్య విని... వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం అని అన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది అని పేర్కొ న్నారు. నూతనంగా ఎన్ని-కై-న సభ్యులు ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదు. ఇది అందరి సమష్టి విజయం అని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ...కౌన్సిలర్ లు గా సేవ చేయడం గొప్పగా అవకాశంగా భావించాలని, మీ వార్డు లో చేసే అభివృద్ధి కలకాలం గుర్తుండి పోవాలన్నారు. మనం గెలిచింది ఈ ప్రాంతాన్ని బాగు చేయడం కోసం, కాలనీలను అభివృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం పొందడం కోసం అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరవేయాల్సిన భాధ్యత మున్సిపల్ కౌన్సలర్ గా ఎన్ని-కై- న ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా ముమ్మందు జరగబోయే ఎం పీ టి సి, జెడ్ పి టి సి ఎన్నికలు త్వరలో వస్తాయని అందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల అధ్యక్షులు గ్రామ శాఖ అద్యక్షులు,గ్రామ ముఖ్య నాయకులు సన్నద్ధం కావాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరుస్తూ అన్ని స్థానాలను -కై-వసం చేసుకోవాలని పత్రికా ముఖంగా కోరనైనది.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు- జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు , నగర కాంగ్రెస్ నాయకులు కోసూరి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (అక్షరం) :**

నూతనంగా ఏర్పా-టైన కొత్తగూడెం కార్పొరేషన్ పాలక వర్గానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు- కావడం, అందరూ కొత్తగా ఎన్నిక కావడం వలన పరిపాలన అవగాహన రావడానికి సమయం పడుతుందని, రాజకీయ పార్టీలు, మేధావులు నూతన పాలక వర్గానికి అవసరమైన సలహాలు, సహకారాలు అందించాలని కోరారు. పాల్వంచ , కొత్తగూడెం రెండు పట్టణాలతో పాటు- కార్పొరేషన్‌లో భాగమైన సుజాత నగర్ ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకమైన పాలన అందించాలని తెలిపారు. కార్పొరేషన్ లో జరిగే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాని-కై-నా సీపీఎం సహకారం ఉంటు-ందని పేర్కొన్నారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వీ పాటిల్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (అక్షరం) :**

జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టు-దిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరిం-టె-ండెంట్‌తో పాటు- సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు- చటటప్పారు.. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లఅయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టు-దిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు- చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటు-వంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటు-వంటి అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో పోస్టింగ్ ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోండి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (అక్షరం) :**


కొత్తగూడెం క్లబ్‌లో గత ఏడాది నవంబర్ 11న జరిగిన జాబ్ మేళా లో సుమారు 250 మందికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా సింగరేణి యాజమాన్యం కారుణ్య నియామక పత్రాలు అందజేశారని, కుటుంబం, తల్లదండ్రుల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కొత్తగూడెం ప్రాంతంలో పోస్టింగ్‌లు ఇవ్వాలని గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) నాయకులకు వినతి పత్రం సమర్పించారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాకి సంబంధించిన వారు సుమారు 50 మంది వరకు ఉన్నామని, కొత్తగూడెం ఏరియా లో 100 మంది జనరల్ అసిస్టెంట్లు- ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ ఫె ఏరియా జనరల్ మేనేజర్ కార్పొరేట్ వారిని కోరామని తెలిపారు. తమ తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నారని, వారి ఆరోగ్య పరిస్థితులు బలహీనంగా ఉన్నాయని, మా కుటు-ంబ సభ్యులలో కొందరి పిల్లలు కొత్తగూడెం ప్రాంతంలోపాఠశాలల్లో చదువుతున్నారని, ఈ సమయంలో ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తే వారి విద్యాభాసానికి కూడా అంతరాయం కలుగుతుందని వివరించారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుక న్ని కొత్తగూడెం ప్రాంతంలోనే పోస్టింగ్ ఇప్పించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ శేషగిరిభవన్ లో గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన గుర్తింపు సంఘం నాయకులు వారి సమస్యను సంస్థ చైర్మన్ అండ్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, కేంద్ర కౌన్సిల్ సభ్యులు హుమాయూన్, నాయకులు బండారి మల్లయ్య, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఫిబ్రవరి 17 (అక్షరం) :**

అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు.ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు.వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు.

తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



# ఎంపీ ఓటురాజకీయ టర్నింగ్ పాయింట్...

- తొర్రూరులో కాంగ్రెస్ జెండా
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యకు కృతజ్ఞతల వెల్లువ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 17:

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వేసిన ఒక్క ఓటే ఫలితాన్ని మార్చింది. ఆ కీలక ఓటుతో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేయగా, మున్సిపల్ పీఠాన్ని పార్టీ కైవసం చేసుకుంది.

ఈ విజయం యాదృచ్ఛికంగా రాలేదని, ఎంపీ డా. కడియం కావ్య చేసిన సమన్వయం, వ్యూహాత్మక ప్రయత్నాలే గెలుపుకు బాట వేసినట్లు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఎంపీ డా.కడియం కావ్య కృషి ఫలితమే తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేసిందని నేతలు స్పష్టం చేస్తున్నారు.తొర్రూరు మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవడంతో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు.

అనంతరం తొర్రూరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రావణ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన సోమరజిని రాజశేఖర్‌లను ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు...






వరంగల్ ఎంపీ వేసిన ఒక్క ఓటు... కాంగ్రెస్ విజయానికి దారి చూపిన తొలి మెట్టుగా నిలిచింది. ఆ ఓటుతో మొదలైన అడుగు... మున్సిపల్ పీఠం దాకా చేరింది.కావ్య రాజకీయ పట్టుదల, కృషి, సమన్వయ శక్తి -- తొర్రూరు కాంగ్రెస్ విజయానికి ప్రధాన కారణంగా నిలిచిందని పార్టీ వర్గాలు కొనియాడుతున్నాయి.

## ఉద్యమ కెరటమై ఎగిసి, పరిపాలనలో మేటిగా నిలిచి..

# తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి... కెసిఆర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ జాతిపిత, ఉద్యమ ప్రగతి రథసారధి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసిఆర్ అని, ఇలాంటి నాయకుడు ప్రజల ఆశీస్సులతో దేవుని దయతో నిండు నూరేళ్లు జీవించి, తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మనస్ఫూర్తిగా కోరారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు సాగిందని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించిన ఘనత కేసీఆర్‌దన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోపు ఐలయ్య యాదవ్ మూల విజయ రెడ్డి నడిపెల్లి మురళీధర్ రావు మారుతి కృష్ణవేణి లక్ష్మి బీ.ఆర్.ఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు





## జనగామ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 17:

జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠగా సాగింది. కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సీపీఎం 1, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు గెలుపొందడంతో ఇద్దరు స్వతంత్రులు కాంగ్రెస్ కు ఇద్దరు బీఆర్ఎస్ కు మద్దతు పలకగా ఎక్స్ అఫీషియో మెంబర్లతో హంగ్ ఏర్పడింది. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రాగా.. లాటరీ పద్ధతిలో చీటీ తీయగా కడకంచి బాలమణి కాంగ్రెస్ అభ్యర్థి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది.



## మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులకు ఫిక్స్ డిపాజిట్ అందజేస్తున్న యూనియన్ నాయకులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 17:

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శాగ నరేందర్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమార్తె శ్యామల పేరు మీద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి పోస్టు ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేసిన రూ.30 వేల పత్రంను ఖిలాషాపూర్ లోని అతని ఇంటి వద్ద మృతుని కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ నాయకులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు అడ్డూరి శ్రీనివాస్, పేరబోయిన పరుశరాములు, బైరపాక నర్సింగరావు, నాసగోని సుమన్, నూనెముంతల సతీష్, ఎండి.పాషా, కృష్ణ, యాదగిరి, ఆదిలక్ష్మీనారయణ, ఎండి,సికిందర్, రవి, పరుశరాములు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బీసీసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 17/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారంజాతీయబీసీసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతనసంవత్సర క్యా లెండర్‌ను జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ చేతుల మీదుగాఆవిష్కరించారు అనంత రం మండల ఇంచార్జి జక్కుల సంతోష్ కు మార్ మాట్లాడుతూ బీసీ వర్గాల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న సేవలుఅభినందనీ యమనిపేర్కొన్నారు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలుచేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్ 4వ వార్డ్ కౌన్సిలర్ మంజుల శంకర్ 12వ వార్డు కౌన్సిలర్ ఎరు కల దశరథం సోమర్యాగడి తండా సర్పంచ్ ప్రియాంక గణేష్ ముదిరాజ్ సంఘం ఉపా ధ్యక్షుడు నీల సిద్ధిరాములు నీలరవిశ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



కరీంనగర్/ చిగురుమామిడి /ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు చిగురు మామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ,హాజరై కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సన్నీల్ల వెంకటేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి జిల్లా మాజీ రైతు బంధు సభ్యుడు సాంబారి కొమురయ్య మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్ కత్తుల రమేష్ యాల జనార్దన్ రెడ్డి శ్యామకూర సంపత్ రెడ్డి కాలువల సంపత్ రెడ్డి సన్నిల్ల మల్లేశం ఎస్ కే సిరాజ్ , ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా ,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ మాజీ ,ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ నాయకుడికి 72వ జన్మదిన శుభాకాంక్షలు

- పార్టీ ఆదేశిస్తే రంగయ్యపల్లి ఎంపిటిసి బరిలోకి దిగుతా..
- బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రాకేష్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17:

తెలంగాణ ఉద్యమంలో ఎన్నో అవరోధాలను దాటుకుని, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు 72వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రాకేష్ పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. పార్టీ ఆదేశిస్తే రంగయ్యపల్లి--రాంనగర్ ఎంపిటిసి స్థానం నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.మండల స్థాయి పార్టీ నాయకత్వం తనకు సహకరించి, గ్రామాభివృద్ధి దిశగా కలిసి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని మిట్టపల్లి రాకేష్ పేర్కొన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బుక్స్ అందజేత



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 17 :

తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం మండలంలోనివెల్ది గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డు సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో జడ్పీటీసీ చేతుల మీదుగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ అందించారుఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు దున్నపోతు సత్తయ్య, జీడికొండ శ్రీనివాస్, బోయిన యాదగిరి, కల్పగురి హరినాథ్, పేర్ని ప్రసాద్, మరకలు మహేందర్, పేర్నల్ లెనిన్, షాత్రాశి నరేష్, కథునూరి శేషీ , ప్రశాంత్, వార్డు సభ్యులు కావటి చందు తదితరులు పాల్గొన్నారు

# కాల్వ శ్రీరాంపూర్ లో మాజీ సీఎం జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్/ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్:
మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర సాధనకు కృషిచేసిన వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యావంతులను, అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమకారులను ఏకం చేసి అహర్నిశలు కష్టపడి కెసిఆర్ చచుడు తెలంగాణ వచ్చుడు డో అను నినాదంతో ఒకే తాటిపైకి అందరిని తీసుకువచ్చి ఢిల్లీ లో ఉన్నటువంటి అప్పటి ప్రభుత్వాలను మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి నీళ్లు నిధులు నియామకాలతో ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని నీటి విషయంలో తెలంగాణ ప్రాంతాలను సస్యశ్యామలంగా మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు లేని ప్రాంతాలకు నీరు అందించడం జరిగిందని, రైతులకు రైతుబంధు ద్వారా ఒక రైతు బాంధవుడిలా కరోనా సమయంలో కూడా రైతుబంధు అందించిన గొప్ప వ్యక్తి అని, రైతులు చనిపోతే వారి ఖాతాల్లోకి 5 లక్షల రూపాయల జమ చేసిన వ్యక్తి అని, ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి రూపంలో వారి రుణాన్ని తీసుకున్న మహనీయుడని, ముస్లింలకు షాదీ ముబారక్ వంటి అనేక పనులు చేసిన ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి ప్రజాపాలన ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి కేవలం కొన్నింటిని నెరవేర్చి మేము అన్ని పనులు చేసాము అని గొప్పలు చెప్పుకుంటూ గత ప్రభుత్వంలో అమలు చేసినటువంటి పనులను చేసుకుంటూ మా ప్రభుత్వమే చేసిందని గొప్పలు చెప్పుకుంటుందని ఎన్నికలు వస్తేనే వరాల కురిపిస్తూ చేతులు దులుపుకుంటుందని మొన్న జరిగినటువంటి మున్సిపాలిటీ ఎలక్షన్లలో ఎన్నికలు అవగానే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి నేటికీ 17వ తేదీ కావస్తున్న వాటి ఊసే ఎత్తకుండా వాటి ఊసే ఎత్తకుండా మళ్లీ ఎన్నికలకు తయారవుతుందని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బాణసంచా కాలుస్తూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగినది.

# రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వ్యవసాయ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-17 అక్షరం న్యూస్;
రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. వ్యవసాయ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ,లి ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి అధికంగా యూరియా వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా పథకం కింద అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఏ కారణం చేత మరణించినప్పటికీ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సొమ్ము వెంటనే అందుతుందని, ఈ పథకం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించ వద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతు నమోదు కార్యక్రమం (ఫార్మర్ రిజిస్టర్) క్రింద ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలని, ఈ ప్రక్రియలో ఏదైనా రైతు పేరు నమోదు కాని పక్షంలో వారికి పీఎం కిసాన్ సమాన్ నిధి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందకుండా పోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు మన రైతులకు తప్పనిసరిగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బాల్క సుమన్ రౌడీయిజం మంత్రి వివేక్ వెంకటస్వామి ధ్వజం



మంచిర్యాల జిల్లా /చెన్నూరు /ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్ –
క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ వంశీకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.”ఈరోజు క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు నేను, ఎంపీ వంశీకృష్ణ మెంబర్లుగా వెళ్లాము. అక్కడ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, మా కారుపై బాల్క సుమన్ స్వయంగా దాడికి దిగారు. అక్కడ ఉన్న ట్రాఫిక్ వస్తువుతో దాడి చేయడంతో ఒక కానిస్టేబుల్ మరియు కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలయ్యాయి. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ కావాలనే గుంపులుగా వచ్చి దాడులు చేయడం సుమన్ రౌడీయిజానికి నిదర్శనం. గత పదేళ్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు.” అని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాంలోనే నిజమైన ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని విమర్శిస్తూ.. “తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం గారి ఇంటి తలుపులు బద్దలు కొట్టిన చరిత్ర మీది. ఇప్పుడు ఓటమి ఫ్రస్ట్రేషన్‌లో ఉండి మాపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారు. మున్సిపాలిటీలో మా కౌన్సిలర్లపై దాడులు జరిగితేనే మేము బయటకు రావడం జరిగింది. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏ ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పైన అనవసరంగా కేసులు పెట్టలేదు. కానీ బాల్క సుమన్ తన రౌడీయిజాన్ని మానుకోవాలి. పోలీసులు వెంటనే స్పందించి సుమన్‌పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి” అని మంత్రి డిమాండ్ చేశారు.

## ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలి

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-17 అక్షరం న్యూస్;
ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్నయూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ సేవలు, 2ఙ ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట




కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 17/ అక్షరం న్యూస్:క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో మంగళవారం విద్యుత్ డిపార్ట్మెంట్ ఏ ఈ శ్రీనివాస్ విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా విద్యుత్ సమస్యల పరిష్కరానికి ప్రజా బాట విద్యుత్ శాఖ అధికారులు ప్రజల వద్దకు నేరుగా వారి కరెంటు సమస్యలను తెలుసుకున్నారు బిల్లుల సమస్యలు ట్రాన్స్ఫార్మర్ లో లోపాలు వంటివి తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం వినియోగదారులకు భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు విద్యుత్ సమస్యలపై ప్రజల ఫిర్యాదులు నేరుగా తెలుసుకోవడం పరిష్కరించడం జరుగుతుందని లోఒల్టేజ్ సమస్యలు బిల్లుల సమస్యలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చెట్లు కొమ్మలు తొలగింపు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం విద్యుత్ శాఖ పై నమ్మకం పెంచడం సమస్యలు ఉన్నవారు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవచ్చు అని విద్య శాఖ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిప్పని శ్రావణి శ్రవణ్, వార్డ్ మెంబర్లు ఆనంద్, రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ దస్తగిరి, ఏ ఎల్ ఎం రాకేష్, మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...

## పెండ్లి రోజు సందర్భంగా విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణీ



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:
రామగిరి మండలం నాగేపల్లి గ్రామ ఉపసర్పంచ్ యాసం సతీష్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం నాగేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోవిద్యార్థులకు క్రీడా సామగ్రి మరియు పండ్లు పంపిణీచేశారు. సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపసర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కోనసాగాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 3వ వైర్ ప్రతిపాదనలను గ్రామాలు అందించాలి
- పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-17 అక్షరం న్యూస్;
నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కోనసాగాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ,లి పంచాయతీ లలో 3వ విద్యుత్ వైర్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల జాబితాను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి తప్పనిసరిగా 3వ విద్యుత్ వైర్ ను విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలు లేదని, నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ వాటిని ఆపివేయాలని , అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ వద్దని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ పాలనలో సర్పంచ్ లను భాగస్వామ్యం చేయాలని, మండల పంచాయతీ అధికారులు రెగ్యులర్గా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ల

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్షతో పాటు1100 జరిమానా

- ఎస్ ఐ: బొజ్జ మహేష్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 17/ అక్షరంన్యూస్: మద్యం సేవించివాహనం న డుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడి న ఐదుగురు వ్యక్తులను కోర్టులో హాజరుప రచగా ఒక్కొక్కరికి1100 జరిమానాతో పా టు ఒకరోజు జైలుశిక్ష పడినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారుఎల్లారెడ్డిపట్టణకేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మల్లాయిపల్లి గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య (42) గోపాల్ పేట్ గ్రామానికి చెందిన రెడ్డి రాజేష్(45)బ్రాహ్మణపల్లి గ్రామానికిచెందిన సాయిలు(42)దావల్ మల్కాపల్లి గ్రామాని కి చెందిన బండమీది సాయిబాబా (45) పి ప్పిరాయల్ తండాకు చెందిన కట్రోత్ రాజు (29) మద్యం సేవించి వాహనాలు నడుపు తూపట్టుబడినట్లుతెలిపారు వారిని ఎల్లారె డ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం సుష్మ ఎదుట హాజరుపరచగా ఒక్కొక్కరికి ఒకరోజుజైలుశిక్షతోపాటు1100జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపా రు మద్యం సేవించివాహనం నడపడం నేర మని ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన తె లిపారుడ్రంక్అండ్ డ్రైవ్ వంటినేరాలపైకఠి నచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు

## దెబ్బతిన్న కాలువను పరిశీలించిన మంత్రి పొన్నం



కరీంనగర్/ చిగురుమామిడి

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి వద్ద తోటపల్లి రిజర్వాయర్ కుడి కాలువ నుండి ఇందుర్తి, బొమ్మనపల్లి నుండి సైదాపూర్ మండలానికి వెళ్లే కాలువను మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. దెబ్బతిన్న కాలువలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసి, చిగురుమామిడి, సైదాపూర్ మండలాల రైతులకు త్వరగా సాగునీరు అందిస్తామని మంత్రి వెల్లడించారు.

## రంజాన్ మాసంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా చర్యలు తీసుకోవాలీ...

- కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్.
- వరంగల్ జిల్లా సిపి సంప్రిత్ సింగ్ ని కలిసిన మర్చంట్ అసోసియేషన్ సభ్యులు.



వరంగల్ జిల్లా / వరంగల్ / ఫిబ్రవరి 17 / అక్షరం న్యూస్ – :

రేపటి నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ నెల ఉపవాసాల సందర్భంగా వరంగల్ మండి బజార్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ వరంగల్ జిల్లా సిపి సంప్రిత్ సింగ్ ని కలవడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగే పవిత్రమైన రంజాన్ మాసంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గతంలో మాదిరిగా ప్రశాంతమైన వాతావరణంలో రంజాన్ ఉపవాసాల నెల జరుపుకునే విధంగా ప్రభుత్వము పోలీస్ యంత్రాంగము మున్సిపాలిటీ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయాలని మరి ముఖ్యంగా రంజాన్ మాసంలో 24 గంటల పర్మిషన్ ఇవ్వాల్సిందిగా వరంగల్ సిపి సంప్రీత్ సింగ్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, మర్చంట్ అసోసియేషన్ వారు కలసి మర్యాదపూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరిగినది. ప్రతి సంవత్సరం లాగే అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పోలీస్ డిపార్ట్మెంటు సహకారం తప్పక ఉంటుందని సిపి సంప్రీత్ హామీ ఇవ్వడం జరిగింది. వరంగల్ మున్సిపల్ కమిషనర్ ఏ రోజు చెత్త ఆరోజు శుభ్రం చేసుకుంటూ నగరంలోని అన్ని మసీదుల కూడా లైట్లను మరియు అన్ని విధాల ఏర్పాట్లను చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం సహకారంకు అధికారులకు మర్చంట్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం అని మహమ్మద్ అయూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులను కలిసిన వారిలో మహమ్మద్ అయూబ్ తో పాటు మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి రఘురాం, క్యాషియర్ ఎజాజ్, కొయ్యడ ప్రభాకర్, కమల్ పాషా మరియు మర్చంట్ సభ్యులు పాల్గొన్నారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దాడి



మంచిర్యాల జిల్లా /క్యాతనపల్లి /ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్– మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం వస్తున్న రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాన్వాయ్‌పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరియు అతని అనుచరులు విచక్షణారహితంగా దాడికి దిగారు. రాళ్లు మరియు ట్రాఫిక్ కోన్లతో చేసిన ఈ దాడిలో మంత్రి వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బీఆర్ఎస్ శ్రేణులు చేసిన ఈ రాళ్ల దాడిలో మందమర్రికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జావిద్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉండటంతో అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రాకేష్ కూడా గాయపడ్డారు. మంత్రి, ఎంపీల వాహనాలపై బాల్క సుమన్ స్వయంగా దాడికి పాల్పడుతున్న దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా రికార్డ్ అయ్యాయి. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, నిబంధనలను అతిక్రమించి గుంపులుగా వచ్చి దాడులకు పాల్పడటంపై





స్థానికులు మండిపడుతున్నారు. ఓటమి ఫ్రస్ట్రేషన్‌లోనే సుమన్ ఇటువంటి రౌడీయిజానికి పాల్పడుతున్నారని, పోలీసులు ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 17/అక్షరంన్యూస్:ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సా ధకుడు బిఆర్ఎస్ పార్టీఅధినేతమాజీ ము ఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జ న్మదిన వేడుకలను మంగళవారం ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలో ఘనంగా నిర్వహించార మా జీ ఎమ్మె ల్యే జాజాల సురేందర్ తన ఫామ్ హౌస్ లో కేక్ కట్ చేసిపార్టీనాయకులు కా ర్యకర్తలకుతినిపించారుఅనంతరం ఎల్లారె డ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకుపండ్లు బ్రేడ్ ప్యాకెట్ల నుపంపిణీ చేరారుఅనంతరం మాజీ ఎమ్మె ల్యే జాజాలసురేందర్ మాట్లాడుతూ కే సి ఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన గొ ప్ప యోధుడని కొనియాడారు ఆయన వల్లే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని అన్నారు రా ష్ట్ర ముఖ్యమంత్రి





రేవంత్ రెడ్డిపాలనలో రా ష్ట్రంలోని అన్నివర్గాలప్రజలు ఎన్నో రకాలు గా ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారని అ న్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీలను అధికారంలోకి వ చ్చాక మర్చిపోయారని విమర్శించారు కే సీఆర్ నాయకత్వంలో మరో రెండేళ్లలో ప్ర జల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం ఏర్పా టవుతుందని ఆయన ధీమావ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షు డు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్ మాజీ సొసైటీ అ ధ్యక్షులు ఏగుల నర్సింలుకపిల్ రెడ్డి సర్పం చులు పటేల్ సాయిలు సాయిలు మాజీ కౌ న్సిలర్లు రాములుసాయిలు జిల్లా రేషన్ డీ లర్ అధ్యక్షుడు నాగంసురేందర్ పోటీ చే సిన కౌన్సిలర్ అభ్యర్థులు దేవదాస్ మహే ష్ లక్ష్మీ శివనందం పండరి అజయ్ అల్లం శ్రీనివాస్ మహేందర్ బిఆర్ ఎస్ నాయకు లు శ్రీనివాస్ నాయక్ మనోజ్ వహాబ్ అర వింద్ గౌడ్ పృధ్విరాజ్ అట్కారి బబ్లు బర్క త్ రఫీక్ చందు తదితరులు పాల్గొన్నారు

### చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఎమ్మెల్యే ఎనలేని కృషి



చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులను తన బుజాలపై వేసుకొని 10 వార్డుల కౌన్సిలర్లను గెలిపించి చొప్పదండి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండాను కైవసం చేసుకునీ మున్సిపల్ చైర్మన్ గా వడ్లూరి సరితా – శ్రీనివాస్, వైస్ చైర్మన్ గ పెరుమండ్ల మానస గంగయ్య లను ప్రమాణ స్వీకారం చేయించిన చొప్పదండి శాసనసభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం చొప్పదండిలో 10 మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లను గెలిపించిన శుభ సందర్భంలో ఉద్యమ కవి, గాయకులు మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్మీ,పీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యమ్ హామీతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాలలో పేదలకు అందిస్తున్న సంక్షేమంతో పాటు చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని తెలిపారు. చొప్పదండి మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల అభివృద్ధి బాధ్యత చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యందే నన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చాకుంట సర్పంచ్ పురం రాజేశం , మాజీ పాక్స్ విండో చైర్మన్ ఎడవెల్లి జనార్ధన్ , కొలిమి కుంట మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేష్ , మాజీ ఎంపిటిసి కుందేళ్ళ కవిత బాలకిషన్ , రాగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు(మార్కెట్ కమిటీ డైరెక్టర్) ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుస భీమన్న, సింగసాని మల్లేష్, శ్రీకాంత్, కోలపురి ప్రభాకర్,మచ్చ రమేష్, కుమార్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్–

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు నిర్వహిస్తున్న మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని, అవసరమైతే గ్రామ పాలన అధికారులు, ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం సాధించి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బి.ఎల్.ఓలు క్షేత్రస్థాయిలో తిరిగి






సమగ్రంగా మ్యాపింగ్ నిర్వహించగా, పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు పర్యవేక్షణ బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అలాగే బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి పరిశీలన జరిపించి, పర్యవేక్షణతో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

- **ఎంపీడీవో తాహిరా బేగం**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 17/అక్షరంన్యూస్:

వేసవికాలాన్నిదృష్టిలో ఉం చుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీ వో తాహీరాబేగంసూచించారు మంగళవా రం మండలకేంద్రంలోని బ్రాహ్మణపల్లి జంగ మాయిపల్లి మత్తమాల మల్కాపూర్ రుద్రా రం గ్రామాలను ఆమె సందర్శించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు పంచాయ తీ కార్యదర్శులతో వేసవిలో ప్రజలు ఎలాం టి తాగునీటి సమస్యలు ఎదురుకోకుండా ముందస్తుప్రణాళికలుతయారు చేసుకోవా లనిసూచించారుఈకార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్ ఏ ఈ వినోద్ ఆయా గ్రామాల సర్పం చులు కార్యదర్శులు అసిస్టెంట్లు వాటర్ మె న్ లు తదితరులు పాల్గొన్నారు

## బందోబస్తు విధులకు ఆటంకం -- దాడి ఘటనలో బాల్క సుమన్ సహా ఆరుగురిపై కేసు నమోదు

మంచిర్యాల జిల్లా /క్యాతనపల్లి /ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్ –

క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసి బందోబస్తు విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.దేవాపూర్ ఎస్‌హెచ్‌ఓ గంగారాం ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 40/2026గా కేసు నమోదు చేశారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న కోటపల్లి ఎస్‌ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ రాకేష్‌లకు ఈ ఘటనలో గాయాలైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దాడికి పాల్పడ్డారనే ఆరోపణలపై బాల్క సుమన్‌తో పాటు మూల రాజిరెడ్డి, గుడిసెల రాజా రమేష్, గాజుల చంద్రకిరణ్, మేడిపల్లి సంపత్, గోగుల రవీందర్ రెడ్డిలపై భారత న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్లు 189(3), 191(2), 191(3), 121(2), 223 తీ/ష 190 కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## హ్యాపీ బర్త్ డే సర్.. కేసీఆర్‌కు ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా చేసిన ప్రకటనల్లో వారు ఆకాంక్షించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పలు రాజకీయ పార్టీల నేతలు, సినీ తారలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏపీ ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, కేంద్ర మంత్రి బండి సంజయ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, విజయ సాయి రెడ్డి మెగాస్టార్ చిరంజీవి తదితరులు ఉన్నారు.కాగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

## రెండవ రోజు కొనసాగుతున్న ఎన్టిపిసి బులేరో డ్రైవర్ల సమ్మె... ఏ ఎల్ సి జోక్యం కోసం ఎదురుచూపులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్. ఎన్టిపిసి రామగుండంలో అద్దె ప్రాతిపదికన నడిచే బొలెరో డ్రైవర్లకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని పెరిగిన వేతనాలు ఇంకా అమలు చేయడం లేదని 62 మంది డ్రైవర్లు చేస్తున్న ఆందోళన రెండవ రోజుకు చేరింది. మంగళవారం కూడా మెయిన్ గేట్ వద్ద డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. అయితే ఈ విషయంలో ఏ ఎల్ బుధవారం వరకు సమస్య పై చర్చలు జరుపుతామని హామీ ఇవ్వడంతో తాము ఎదురుచూస్తున్నామని డ్రైవర్లు తెలిపారు. ఎన్టిపిసి యాజమాన్యం నుంచి ఇంతవరకు ఏ లాంటి పిలుపు రాలేదని అన్నారు. పైగా తమనుతొలగించి ఇతరులను పెట్టుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపారు మూడు నెలల క్రితం అమలు చేయాల్సిన వేతనాలు అమలు చేయలేదని ఇంతవరకు జీతాలు కూడా ఇవ్వడం లేదని వారు వాపోయారు. ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్టిపిసి యాజమాన్యం కూడా తగిన ఆదేశాలు ఆయా కాంట్రాక్టర్లకు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.ప్రశాంత్, ధనుంజయ్, శ్రీనివాస్ యాదవ్ , బొడ్డు సాగర్, మధు, ఎండి సల్మాన్, శేఖర్, సమ్మయ్య, మంతెన శ్రీనివాస్, అనిల్, శ్యామ్, ఎండి గౌస్, మొక్క శ్రీను, రాములు, అజయ్, ఎండి అఫ్జల్, చరణ్, ఏలుగేటి శ్యామ్, నవీన్, పోచం ,సాయి, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



జఫర్ గడ్,ఫిబ్రవరి17, అక్షరంన్యూస్ :

తెలంగాణ రాష్ట్రం కొరకు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎన్నో పోరాటాలు అమర నిరాహార దీక్షలు చేస్తూ ఎందరో అమరవీరుల త్యాగాలతో విద్యార్థుల కొట్లాటలో ఎందరో ప్రాణ త్యాగాలతో తెలంగాణను తెచ్చుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 73వ పుట్టినరోజు సందర్భంగా జఫర్ గడ్ గాంధీ సెంటర్ లో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొత్వాల కుమారస్వామి,గ్రామశాఖ1 సింగారపు శ్రీధర్,గ్రామ శాఖ 2 ఇల్లందుల రాజు,మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్,మాజీ నరసింహస్వామి దేవస్థాన డైరెక్టర్ మామిండ్లపల్లి బ్రహ్మం ఎలక్ట్రిషన్,వార్డు సభ్యులు ఓం ప్రకాష్,రాజ్ కుమార్,యాకుబ్ పాషా, గౌసియా బేగం,లత, కార్యకర్తలు సంపత్, సంతోష్,యాకనాథం,బాబు, కొమురయ్య,సత్తయ్య, కొత్వాల సతీష్, వేణు, సాంబరాజు,యాకరాజు, పరశురాములు,నాగరాజు, బొడ్డు నరేందర్ శ్యామ్, టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కాట కృష్ణ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవశక్తి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- **యువత క్రీడలలో రాణించాలి**
- **విజేతలకు నగదు బహుమతులు అందజేసిన ఆంజనేయులు సాగర్**

శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్‌లో నవశక్తి యూత్ మదిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ పిచ్ ఐదోవర్ల క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరిగింది. శేర్లింగంపల్లి పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి 34 టీమ్స్ తో యువత భారీగా పాల్గొని పోటీని రసవత్తరంగా మార్చారు. నిన్న జరిగిన గ్రాండ్ ఫైనల్లో విజేతగా నిలిచిన మాడి టీం మసీద్ బండ జట్టుకు రూ10,000 నగదు బహుమతి, రన్నర్ అప్‌గా నిలిచిన గంటల నరేష్ టీం -- శ్రీరామ్ నగర్ జట్టుకు రూ 5,000 నగదు బహుమతిని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ స్వయంగా అందజేశారు.






ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

“యువత ఐక్యతతో ముందుకు సాగితే సమాజం బలపడుతుంది. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు యువతలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయి. యువతే రేపటి భారతదేశానికి బలమైన స్థంభం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, గువ్వల రమేష్, నాయకులు రాము, జుబేర్ సిద్దిక్ నగర్ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వన్యప్రాణులను కాపాడుకుందాం



హైదరాబాద్, ఫిబ్రవరి 17 ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది.

వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# క్యాతన్‌పల్లిలో స్వల్ప ఉద్రిక్తత..
# బిఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహీ

### పోలీసుల లాఠీ-ఛార్జ్...పలువురికి గాయాలు

మంచిర్యాల,ఫిబ్రవరి17 మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు భారీ బందోబస్తుతో చేరుకున్నారు. ఎంపీ వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త ముదరడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎంపి వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఘర్షణ రాజుకొని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ ఎన్నికలో పాల్గొననివ్వకుండా పోలీసులు అక్రమ కేసులు పెట్టి అడ్డుకున్నారు. చైర్మన్, వైఎస్ చైర్మన్ ఎన్నికలో పాల్గొనేందుకు వెళుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ స్వర్ణలతను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. ఆమెపై కేసు నమోదైందని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. దీంతో బాల్క సుమన్ మీద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాళ్ల దాడికి దిగారు. కాంగ్రెస్ దాడిని బిఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకుని మరోసారి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు కుట్రలు పన్నిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

పది మున్సిపాలిటీల్లో హస్తం హవా

అన్నింటా కాంగ్రెస్ ఛైర్మన్ల ఎన్నిక

వరంగల్,ఫిబ్రవరి17 ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి

వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య

వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌ఋలోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం -వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆయనను రక్షించారు. విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

## మేకలపై చిరుత దాడి

అనంతపురం,ఫిబ్రవరి 17 గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశు వైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

### నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం


న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 : సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు.

హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

## జగన్ అక్రమాస్తుల కేసు..ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

## గంజాయితో మహాశివుడికి అపచారం

### దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం

### తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి 17 శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర

పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# కాఫీని తాగడంలో ఈ తప్పులు చేస్తున్నారా అలా చేస్తే ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది



జశీటటవవ । మనలో చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. కాఫీకి ఉండే గొప్ప రుచి, దాని ఉత్తేజపరిచే ప్రభావాలే దానిని మరింత ఇష్టపడేలా చేస్తాయని చెప్పవచ్చు. కాఫీ తక్షణ శక్తిని ఇవ్వడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు పాలీఫినాల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే కాఫీని తీసుకునే విషయంలో చాలా మంది తప్పులు చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ తప్పుల కారణంగా కాఫీ తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాఫీ తీసుకునే విషయంలో చాలా మంది చేస్తున్న సాధారణ తప్పుల గురించి వైద్యుల మాటల్లో తెలుసుకుందాం.


### చక్కెర కలపడం

చాలా మంది కాఫీలో చక్కెర కలిపి తీసుకుంటారు. ఇలా తీసుకోవడం రుచిగా ఉన్నప్పటికీ చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. కనుక చక్కెరకు బదులుగా కాఫీ కొద్దిగా చల్లారిన తరువాత అందులో తేనె కలిపి తీసుకోవచ్చు. అలాగే మాంక్ ఫ్రూట్ లేదా స్టీవియాను కలిపి తీసుకోవచ్చు. కాఫీ పంటకు పురుగు మందుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. పురుగు మందులు ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక అధిక సేంద్రీయ నాణ్యత కలిగిన కాఫీని మాత్రమే తీసుకోవాలి. యాసిడ్ రిఫ్లెక్స్ ఉన్న వారు తేలికపాటి రోస్ట్ కలిగిన కాఫీని తీసుకోవడం వల్ల లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కనుక యాసిడ్ రిఫ్లెక్స్ ఉన్న వారు ముదురు రంగు రోస్ట్ కలిగిన కాఫీగింజలను తీసుకోవాలి. కాఫీ తీసుకునే విషయంలో చాలా మంది ఇలాంటి తప్పులు చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ తప్పుల కారణంగా కాఫీ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### వీటిని పాటించాలి

ఇక కాఫీ తీసుకునే వారు ఇప్పుడు చెప్పే కొన్ని చిట్కాలను పాటించడం వల్ల కాఫీ వల్ల అధిక ప్రయోజనాలను పొందవచ్చు. కాఫీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల చికాకు, నిద్ర సమస్యలు, అధిక రక్తపోటు, హృదయ స్పందన రేటులో మార్పులు రావడం, జీర్ణ సమస్యలు రావడం వంటివి జరుగుతాయి. కనుక కాఫీని తక్కువ మోతాదులో తీసుకోవాలి. రోజుకు 400 మిల్లీగ్రాముల కెఫిన్ ను మాత్రమే తీసుకోవాలి. అలాగే కాఫీని సాయంత్రం సమయంలో తీసుకోకూడదు. ఇలా తీసుకోవడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కనుక కాఫీని ఉదయం లేదా మధ్యాహ్నం మాత్రమే తీసుకోవాలి. అలాగే పరగడుపున కాఫీని తీసుకోకూడదు. కాఫీ శరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడేలా చేస్తుంది. ఈ డీహైడ్రేషన్ ను సవరించడానికి నీటిని ఎక్కువగా తాగాలి. అలాగే కెఫిన్ ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక కాఫీని తాగే వారు ఎల్లప్పుడూ శరీరంలో జరిగే మార్పులను గమనిస్తూ ఉండాలి. ఈ చిట్కాలను పాటిస్తూ కాఫీని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

# 6 నెలల పాటు మద్యం సేవించడం మానేస్తే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే



మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరమన్న విషయం మనందరికి తెలిసిందే. మద్యం సేవించడం వల్ల కాలేయ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా పాడవుతుంది. ఈ మధ్య కాలంలో చాలా మందికి ఆరోగ్యం మీద స్పృహ రావడంతో మద్యానికి చాలా మంది దూరంగా ఉంటున్నారు. మద్యం తీసుకోవడం 6 నెలల పాటు మానేయడం వల్ల శరీర ఆరోగ్యం మొత్తం గణనీయంగా మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడడాన్ని గమనించవచ్చని వైద్యులు చెబుతున్నారు. మద్యం మానేయడం వల్ల శరీరం తనని తాను మరమ్మత్తు చేసుకోవడానికి కావల్సినంత సమయం లభిస్తుంది. కాలేయ పనితీరు మెరుగుపడడంతో పాటు నిద్ర నాణ్యత పెరుగుతుంది. స్పష్టమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. శరీరం పోషకాలను గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### లివర్ ఆరోగ్యం సాధారణ స్థితికి.

మద్యం సేవించడం మానేయడం ద్వారా అనేక లాభాలను సొంతం చేసుకోవచ్చు. ఆరు నెలల పాటు మద్యాన్ని మానేయడం వల్ల శరీర ఆరోగ్యం ఏవిధంగా మెరుగుపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఆల్కహాల్ ను తీసుకోవడం వల్ల కొవ్వు కాలేయం, కాలేయ వాపు వంటి సమస్యలు రావడంతో పాటు కాలేయ ఆరోగ్యం దెబ్బతింటుంది. మద్యం మానేయడం వల్ల కాలేయానికి తిరిగి విశ్రాంతి లభిస్తుంది. కాలేయం దానిని తిరిగి మరమ్మత్తు చేసుకుంటుంది. కొవ్వునిల్వలు తగ్గుతాయి. కాలేయ ఎంజైమ్ లు తిరిగి సాధారణ స్థాయికి వస్తాయి. మద్యం సేవించడం వల్ల నిద్ర చక్రాలకు, నిద్రకు అంతరాయం కలుగుతుంది. మద్యం మానేయడం వల్ల నిద్ర నాణ్యత పెరుగుతుంది. మరింత ఉత్సాహంగా పని చేసుకోగలుగుతారు.

### బరువు అదుపులో

ఆల్కహాల్ తీసుకోవడం వల్ల శరీరానికి క్యాలరీలు ఎక్కువగా అందుతాయి. దీంతో శరీర బరువు పెరుగుతుంది. ఆల్కహాల్ మానేయడం వల్ల క్యాలరీలు తక్కువగా అందుతాయి. దీంతో శరీర జీవక్రియ పెరగడంతో పాటు బరువు కూడా అదుపులో ఉంటుంది. ఆల్కహాల్ ఆందోళన, నిరాశ వంటి వాటిని మరింత తీవ్రతరం చేస్తుంది. మద్యం మానేయడం వల్ల న్యూరోట్రాన్స్‌మిటర్ సమతుల్యత స్థిరీకరించడం ప్రారంభమవుతుంది. దీని వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఆందోళన తగ్గుతుంది. మానసికంగా మరింత స్పష్టంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఆల్కహాల్ చర్మాన్ని డీహైడ్రేషన్ బారిన పడేలా చేస్తుంది. దీంతో దద్దుర్లు, చర్మం రంగు మారడం వంటి సమస్యలు తలెత్తుతాయి. మద్యం మానేయడం వల్ల చర్మానికి తగినంత తేమ అందుతుంది. చర్మం కాంతివంతంగా తయారవుతుంది. మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలు తగ్గుతాయి.

### రోగ నిరోధక శక్తి పెరుగుదల

మద్యం మానేయడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇన్ఫెక్షన్ లు దరి చేరకుండా ఉంటాయి. జలుబు, జ్వరం వంటి సమస్యలతో పోరాడే శక్తి పెరుగుతుంది. అధికంగా మద్యం సేవించడం వల్ల రక్తపోటుతో పాటు గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మద్యం మానేయడం వల్ల హృదయనాళ వ్యవస్థ మెరుగుపడుతుంది. రక్తపోటు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. మద్యం అధికంగా సేవించడం వల్ల ఆల్కహాల్ పేగు లోపలి పొరను దెబ్బతీస్తుంది. దీంతో పోషకాల శోషణ తగ్గుతుంది. కాలక్రమేణా బి12, ఫోలేట్, మెగ్నీషియం వంటి పోషకాల లోపం తలెత్తుతుంది. ఆల్కహాల్ మానేయడం వల్ల ఆయా సమస్యలను తగ్గించుకోవచ్చు. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. మద్యం మానేయడం వల్ల ఇలా అనేక ప్రయోజనాలను పొందవచ్చని కనుక వెంటనే మద్యం సేవించడం మానేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

## దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుడుతున్నాయా.. ఇలా చేయండి

వీశీంనబఱశీవం । కాలంతో సంబంధం లేకుండా దోమలు ఎల్లప్పుడూ విజృంభిస్తూనే ఉంటాయి. నిత్యం ఏదో ఒక సందర్భంలో దోమకాటుకు గురవుతూనే ఉంటాం. దోమకాటు కారణంగా డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా వంటి విష జ్వరాలు వస్తూ ఉంటాయి. అయితే ఈ దోమలు కొన్నిసార్లు కొందరినే ఎక్కువగా కడుతూ ఉంటాయి. ఎక్కువగా వారి చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. ఇలా దోమలు ఎక్కువగా కొందరి చుట్టూనే ఎక్కువగా తిరగడాన్ని మీరు ఎప్పుడైనా గమనించారా.. ఇలా చుట్టూ తిరగడం వల్ల చికాకుతో పాటు దోమకాటుకు కూడా ఎక్కువగా గురవ్వాల్సి వస్తుంది. కారణాలేవైనప్పటికీ మన జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో మార్పులు చేసుకోవడం వల్ల దోమలకు అయస్కాంతంగా మారకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

### మద్యం సేవించేవారిని..

దోమలు కొందరికే ఎందుకు ఎక్కువగా ఆకర్షితమవుతాయి.. అలాగే దోమలకు అయస్కాంతంగా మారే అవకాశాలను ఎలా తగ్గించుకోవాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. మనం తీసుకునే ఆహారం మన చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. మనం తీసుకునే ఆహారం ద్వారా దోమలు మనకు ఎక్కువ లేదా తక్కువ ఆకర్షితమవుతూ ఉంటాయి. చక్కెర, ఆల్కహాల్ వంటి వాటిని తీసుకోవడం వల్ల శరీర వాసన మారుతుంది. ఈ వాసన దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. కొన్ని ఆహారాలు మన శరీర ఉష్ణోగ్రత, జీవక్రియను కూడా ప్రభావితం చేస్తాయి.

## జంక్ ఫుడ్‌ను తింటే మెదడుకు ఇంత ప్రమాదకరమా తేల్చి చెబుతున్న వైద్య నిపుణులు..



జంక్‌ఫుడ్ మన శరీర ఆరోగ్యానికి హానిని కలిగిస్తుంది జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడం, షుగర్ వ్యాధి బారిన పడడం, గుండె సమస్యలు వస్తాయన్న సంగతి అందరికీ తెలుసు. అయితే జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల కేవలం శరీర ఆరోగ్యమే కాదు మెదడు పనితీరు కూడా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల మెదడుపై ప్రతికూల ప్రభావం పడుతుందని మెదడు ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. జంక్‌ఫుడ్ మెదడు ఆరోగ్యాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.


### డిప్రెషన్ లక్షణాలు..

సంతృప్త కొవ్వులు, చక్కెరలు ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల హిప్పోకాంపస్ పనితీరు, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మెదడులో కొత్త జ్ఞాపకాలను ఏర్పరచడంలో హిప్పోకాంపస్ కీలకంగా పని చేస్తుంది. జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు అభిజ్ఞా పనితీరు కూడా తగ్గుతుంది. జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల బీడీఎన్ఎఫ్ తగ్గుతుంది. నేర్చుకోవడానికి అవసరమైన పరమాణు మార్గాలు మొద్దుబారతాయి. బీడీఎన్ఎఫ్ ఎక్కువ కాలం పాటు అణచి ఉండడం వల్ల మెదడు తక్కువ అనుకూలంగా, స్థితిస్థాపకంగా మారుతుంది. స్నాక్స్, చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల డిప్రెషన్ లక్షణాలు ఎక్కువవుతాయి. న్యూరోట్రాన్స్‌మిటర్లు, మైక్రోబయోమ్ లలో మార్పులు వస్తాయి. మానసిక స్థితి దిగజారుతుంది.

### మానసిక స్థితిపై ప్రభావం..

జంక్‌ఫుడ్ మెదడు డోపమైన్ మార్గాలను అతిగా ప్రేరేపిస్తాయి. దీంతో జంక్‌ఫుడ్ వ్యసనంగా మారే అవకాశం ఉంది. ఇది అతిగా తినడానికి కూడా దారి తీసే అవకాశం ఉంది. అధిక సంతృప్త కొవ్వులు మెదడు రోగనిరోధక కణాలైన మైక్రోగ్లియాను సక్రియం చేస్తాయి. దీర్ఘకాలిక న్యూరో ఇన్‌ఫ్లామేషన్ న్యూరల్ నెట్ వర్క్ లను దెబ్బతీస్తుంది. మానసిక స్థితితో పాటు జ్ఞానం కూడా తగ్గుతుంది. మెదడు పనిచేయకుండా పోయే అవకాశం కూడా ఉంది. జంక్‌ఫుడ్ హృదయ సంబంధ సమస్యలను, వాస్కులర్ ప్రమాదాన్ని పెంచుతుంది. వాస్కులర్ దెబ్బతినడం వల్ల మెదడుకు రక్తం, ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. దీని వల్ల అభిజ్ఞా పనితీరు తగ్గుతుంది. జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రేగుల్లో మెదడు పనితీరును దెబ్బతీసే సూక్ష్మక్రిములు ఎక్కువగా తయారవుతాయి. ఈ విధంగా జంక్‌ఫుడ్ మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని కనుక జంక్‌ఫుడ్ ను తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

## వయస్సును బట్టి ఎవరికి ఎన్ని గంటల నిద్ర అవసరం నిపుణులు ఏం చెబుతున్నారు



మన శరీరానికి నిద్ర చాలా అవసరం. ఆహారం, నీరు, గాలి ఎంత అవసరమో మన శరీరానికి నిద్ర కూడా అంతే అవసరం. నిద్రించడం వల్ల మన శరీరానికి విశ్రాంతి లభించడంతో పాటు మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. నిద్రించడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు, అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. తగినంత నిద్రించడం వల్ల శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆకలి, కడుపు నిండిన భావన కలిగించే హార్మోన్ ను నిద్ర ప్రభావితం చేస్తుంది. కనుక తగినంత నిద్రించడం వల్ల మనం ఆరోగ్యకరమైన బరువును నిర్వహించవచ్చు. అలాగే నిద్ర భావోద్వేగాలను నియంత్రిస్తుంది. ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటును అదుపులో ఉంచడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నిద్ర పాత్ర ఎంతో ఉంది.

### దీర్ఘకాలిక అనారోగ్యాలకు గురి కాకుండా

రోజూ తగినంత నిద్రించడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. తగినంత నిద్రించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. నిద్ర మెదడు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. నిద్రించడం వల్ల అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఈ విధంగా నిద్ర వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే మన వయసును బట్టి మనం నిద్రించే సమయం మారుతుంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వారి ప్రకారం నిద్రించే సమయం వయసును బట్టి గణనీయంగా మారుతూ ఉంటుంది. మన వయసును బట్టి మనం ఎన్ని గంటలు నిద్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎవరికెంత నిద్ర కావాలి

నవజాత శిశువులు (0-3 నెలలు) రోజుకు 14-17 గంటలు నిద్రించాలి. అలాగే శిశువులు (4-12 నెలలు) 12-16 గంటలు, పసిబిడ్డలు (1-2 సంవత్సరాలు) 11-14 గంటలు, ప్రీస్కూలర్లు (3-5 సంవత్సరాలు) 10-13 గంటలు, స్కూలు వయస్సు పిల్లలు (6-12 సంవత్సరాలు) 9-12 గంటలు, టీనేజర్లు (13-17 సంవత్సరాలు) 8-10 గంటలు, పెద్దలు (18-60 సంవత్సరాలు) 7 గంటలు లేదా అంతకంటే ఎక్కువ గంటలు, వృద్ధులు (61-64 సంవత్సరాలు) 7-9 గంటలు, 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలు 7-8 గంటలు నిద్రించాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609